## స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

**కుప్పం, ఆగస్టు 1 ప్రభాతవార్త**



త్వరలో జరిగే స్థానిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా యువత పనిచే యాలని తెలుగు యువత కుప్పం మండల అధ్యక్షుడు కనకరాజు కోరారు. శనివారం మం డలంలోని నాయనూరు, బిడిచేన్ల గ్రామాల్లో జరిగిన యువత సమావే శాల్లో ఆయన మాట్లాడారు. సిఎం చంద్రబాబునాయుడు చే స్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్ని ప్రజల్లో విస్తృతంగా తీసుకెళ్లాలన్నారు. కుప్పంకు వచ్చిన పరిశ్రమలతో స్థానికంగానే ఉపాధి లభిస్తుందని ఈ విషయం నిరుద్యోగులకు తెలియజేయాలన్నారు. ఈనెల 3న పెద్దవంకలో జరిగే శ్రీ కనకనాచమ్మ జాతరకు యువత పాల్గొని సేవా కార్యక్రమాలు జరపాలన్నారు. సమావేశంలో నేతలు ప్రసాద్, గజేంద్ర, అశోక్, కృష్ణమూర్తి, మురుగేష్, మునిరత్నం, చంద్ర పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు సద్వినియోగం

**పెనుమూరు, ఆగస్టు 1 ప్రభాతవార్త:**



ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ముందడుగు వేయాలని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పెద్దినేని రుద్రయ్యనాయుడు అన్నారు. శనివారం వెలుగు ఆధ్వర్యంలో స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎలక్ట్రానిక్ సైకిళ్ళ పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన రుద్రయ్యనాయుడు మాట్లాడుతూ మండల పరిధిలోని డ్వాక్రా సంఘాల్లోని 43 మంది మహిళలకు రూ.10.32 లక్షలు విలువ చేసే రూ.24 వేలు విలువ చేసే ఎలక్ట్రానిక్ సైకిల్‌ను ఒకొక్కరికి అందించినట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలతోనే రాష్ట్రం ముందుకు సాగుతున్నదని, అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల్లోనే సిఎం నారా చంద్రబాబునాయుడు తన అనుభవం, పరిపాలన దక్షతతో ఆర్థికంగా రాష్ట్రంను గాడిలో పెట్టడమే కాకుండా కేంద్రం నుండి ఎప్పటికప్పుడు నిధులు తీసుకువచ్చి రాష్ట్రంలో అభివృద్ధి పనులను వేగంగా చేపడుతున్నారన్నారు. అలాగే పేదల సంక్షేమం కోసం సిఎం కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నారన్నారు. ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలతో పాటు ప్రజల అవసరాలకు అనుగుణంగా ఎప్పటికప్పుడు పథకాలను రూపొందించి రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకు సిఎం చర్యలు తీసుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి పెద్దనేని కృష్ణమూర్తినాయుడు, ఎంపిడిఓ ఢిల్లీబాబు, వెలుగు ఎపిఓ చిరంజీవి, స్థానిక దేశం నాయకులు గోపాల్‌నాయుడు, గుర్రప్ప, అశోక్, దేవరాజునాయుడు తదితరులు పాల్గొన్నారు.

## యాప్‌ల ద్వారా విద్యుత్ బిల్లులు చెల్లింపు

**పెనుమూరు, ఆగస్టు 1 ప్రభాతవార్త:** విద్యుత్ వినియోగదారులు ఇక యాప్‌ల ద్వారా విద్యుత్ బిల్లులు చెల్లించవచ్చునని ట్రాన్స్‌కో ఎఇ తులసీప్రసాద్ ఓ ప్రకటనలో తెలిపారు. వినియోగారులు విద్యుత్ బిల్లులను సంబంధిత యాప్‌లు ఫోన్‌పే, గుగూల్‌పే, పేటిఎంలను ఓపెన్ చేసి విద్యుత్ పంపిణీ వ్యవస్థ ఎపిఎస్‌పిడిసిఎల్‌ను ఎంపిక చేసుకుని కరెంటు బిల్లులో వున్న 13 అంకెల విద్యుత్ సర్వీసు నెంబర్‌ను నమోదు చేసి ఒకసారి జోడించాలన్నారు. దీంతో విద్యుత్ బిల్లులను నేరుగా ఆన్‌లైన్‌లో సులభంగా చెల్లించవచ్చునన్నారు. గత కొంతకాలంగా ఈ సౌకర్యం అందుబాటులో లేకపోయినా ప్రస్తుతం మళ్ళీ అమలులోకి వచ్చిందన్నారు. ప్రతి ఒక్కరు డిజిటల్ చెల్లింపు విధానంను వినియోగించుకుని సులభతరంగా విద్యుత్ బిల్లులు చెల్లించాలని కోరారు.

## నెలాఖరు వరకు 30 పోలీస్ యాక్ట్ అమలు

**– చిత్తూరు డిఎస్పీ జె.వెంకట నారాయణ**

**చిత్తూరు, ఆగస్టు 1 ప్రభాతవార్త:** చిత్తూరు సబ్ డివిజన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా జులై 31వ తేదీ నుండి ఆగస్టు 31వ తేదీ వరకు 30 పోలీస్ యాక్ట్‌కు సంబంధించి నిషేదాజ్ఞలు అమలులో వుంటాయని చిత్తూరు డిఎస్పీ జె.వెంకట నారాయణ తెలిపారు. 30 పోలీస్ యాక్ట్ అమలులో వుండటంతో ముందస్తు అనుమతి లేకుండా సభలు, సమావేశాలు, ర్యాలీలు, ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహించరాదన్నారు. చిత్తూరు సబ్‌డివిజన్ పరిధిలోని చిత్తూరు వన్‌టౌన్, చిత్తూరు టుటౌన్, చిత్తూరు తాలుకా, జిడినెల్లూరు, ఎన్‌ఆర్‌పేట, పెనుమూరు, యాదమరి, గుడిపాల, తవణంపల్లి, కాణిపాకం, పూతలపట్టు, ఐరాల, కల్లూరు, రొంపిచెర్ల పోలీస్ స్టేషన్ల పరిధిలో సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ అమలులో వుంటుందన్నారు. 30 పోలీస్ యాక్ట్ అమలును ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## ఘనంగా ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్ జన్మదిన వేడుకలు

**యాదమరి, ఆగస్టు 1 ప్రభాతవార్త:**

యాదమరి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు శుక్రవారం రాత్రి తిరుపతి బైపాస్ రోడ్డులోని న్యూ ఆరోమా హోటల్‌లో పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం నాయకులు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్‌తో కేక్ కట్ చేయించిన అనంతరం ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం అధ్యక్షులు మొరార్జీ, ప్రధాన కార్యదర్శి వెంకటేష్‌రబ్బీ, సింగిల్‌విండో ఛైర్మన్ చిత్రానాయుడు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బిజెపి మైనార్టీ మోర్చా కార్యవర్గ సభ్యులుగా షేక్ రెడ్డిమస్తాన్

**చిత్తూరుహెల్త్, ఆగస్టు 1 ప్రభాతవార్త:** రాష్ట్ర బిజెపి మైనార్టీ మోర్చా కార్యవర్గ సభ్యులుగా రెడ్డి మస్తాన్‌ను నియమిస్తూ రాష్ట్ర బిజెపి మైనార్టీ మోర్చా అధ్యక్షులు సయ్యద్ భాషా ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్ర బిజెపి మైనార్టీ మోర్చా కార్యవర్గ సభ్యులుగా నియమితులైన షేక్ రెడ్డి మస్తాన్ గతంలో ఎబివిపిలో కళాశాల ఉపాధ్యక్షుడిగా, పిసిఆర్ కళాశాల అధ్యక్షుడిగా, చిత్తూరు బాగ్ కన్వీనర్‌గా, జిల్లా సోషలల్ మీడియా కన్వీనర్‌గా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా, చిత్తూరు జిల్లా కన్వీనర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. తనపై నమ్మకం వుంచి తనను రాష్ట్ర బిజెపి మైనార్టీ మోర్చా కార్యవర్గ సభ్యులుగా నియమించిన రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ భాషాకు షేక్ రెడ్డి మస్తాన్ కృతజ్ఞతలు తెలిపారు.



## రెండేళ్ళలో అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపించాం

**గుడిపాల, ఆగస్టు 1 ప్రభాతవార్త:** ఎన్నికల హామీలను ఓ వైపు అమలు చేస్తూ మరోవైపు గ్రామాలను అభివృద్ధి వైపు నడిపిస్తూ ఈ రెండేళ్ళలో ప్రజలకు అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపించామని ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడు అన్నారు. రెండేళ్ళ ప్రభుత్వ పాలన ఇంటింటి ప్రచారం కార్యక్రమంలో భాగంగా శనివారం ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడు గట్రాళ్ళమిట్ట, బొమ్మసముద్రం, పానాటూరు గ్రామాల్లో పర్యటించారు. స్థానిక కూటమి నాయకులతో ఎమ్మెల్యే కలిసి ఇంటింటికి వెళ్ళి సిఎం నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ప్రతి ఇంటి వద్ద ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్న తీరును ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన అభివృద్ధి, సంక్షేమంకు సంబంధించి ముద్రించిన కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పరిశీలకులు కుమారి, మండల పార్టీ అధ్యక్షులు సుబ్రమణ్యంనాయుడు, ఎంపిపి గోళ్ళ హరిప్రసాద్‌నాయుడ, ఉపాధ్యక్షులు ధనసింగ్, ప్రధాన కార్యదర్శి బాలసుబ్రమణ్యంనాయుడు, సింగిల్‌విండో ఛైర్మన్ ప్రతాప్‌నాయుడు, మాజీ ఎంపిపి దీపశ్రీ అనిలలక్ష్, క్లస్టర్ ఇన్‌ఛార్జీ శరత్‌బాబు, కూటమి నాయకులు బాలాజీనాయుడు, సికె లావణ్యబాబు, రూప్‌కుమార్, హేమాద్రినాయుడు, నాగరాజ్‌యాదవ్, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులుపాల్గొన్నారు.



## సనాతన తత్వ పరిరక్షణకు విశ్వవిద్యాలయం ముందడుగు

**తిరుపతి విద్య ఆగష్టు 1 ప్రభాతవార్త**



భారతీయ సనాతన తత్వ పరిరక్షణ, ప్రచారానికి జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం మరో ముందడుగు వేసింది. విశ్వవిద్యాలయంలో నూతనంగా అక్షర పురుషోత్తమ దర్శనంను బాప్స్ శ్రీ స్వామి నారాయణ సంప్రదాయ అధ్యక్షులు పూజ్యశ్రీ సాధు భద్రేశదాస స్వామివారు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జి.ఎస్.ఎస్.ఆర్. కృష్ణమూర్తి, అకాడమిక్ డీన్ ప్రొఫెసర్ రజనీకాంత్ శుక్ల, దర్శన సంకాయ డీన్ ప్రొఫెసర్ గణపతి భట్, ద్వైత వేదాంత విభాగాధిపతి ప్రొఫెసర్ అడిగా శంకర నారాయణ, ఆచార్యులు ప్రొఫెసర్ నారాయణ పూజారి స్వామివారికి స్వాగతం పలికి శుభాశీస్సులు అందుకున్నారు. అనంతరం నిర్వహించిన సదస్సులో సాధు భద్రేశదాస స్వామివారు మాట్లాడుతూ భారతీయ సనాతన సంస్కృతి, తాత్విక సంప్రదాయాలను భావితరాలకు చేరవేయడంలో అక్షర పురుషోత్తమ దర్శనం కీలక పాత్ర పోషిస్తుందన్నారు. శాస్త్రీయ దృక్పథంతో పాటు సాంప్రదాయ విలువలను సమన్వయం చేస్తూ విద్యార్థులకు ఈ దర్శనాన్ని బోధించడం అభినందనీయమని పేర్కొన్నారు. వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జి.ఎస్.ఎస్.ఆర్. కృష్ణమూర్తి మాట్లాడుతూ సంస్కృత భాషతో పాటు భారతీయ దర్శన సంప్రదాయాల పరిరక్షణకు విశ్వవిద్యాలయం కట్టుబడి ఉందన్నారు. విద్యార్థులకు విభిన్న దర్శనాలపై సమగ్ర అవగాహన కల్పించే లక్ష్యంతో నూతన పాఠ్యాంశాలను ప్రవేశపెడుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు, విద్యార్థులు, భక్తులు, నగర ప్రముఖులు పాల్గొన్నారు.

## పాలరేవు గడ్డలో ఆడికృత్తిక

**రామకుప్పం, ఆగస్టు 1 ప్రభాతవార్త**

మండలంలోని పాలరేవు గడ్డలో శ్రీ వల్లి దేవసేన సుబ్రహ్మణ్య స్వామి (బాలమురుగన్) ఆలయంలో ఆషాడ మాసంలో సందర్భంగా ఆడికృతిక విశేష పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఈనెల 3,6 తేదీల్లో విశేష పూజలు నిర్వహిస్తామన్నారు. ఈ సందర్భంగా వీపు తేరు, నెమలి తేరు, నెమలి కావళ్ళు మొక్కలు చెల్లించేందుకు ఆంధ్ర, కర్ణాటక ,తమిళనాడు రాష్ట్రాల నుంచి విశేష భక్తులు తరలివచ్చి మొక్కలు తెచ్చుకుంటారన్నారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భక్తాదులు తరలివచ్చి స్వామి వారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

## ఎంపీడీవో కార్యాలయాన్ని అకస్మాత్తుగా సందర్శించిన జడ్పీ సీఈవో

**పూతలపట్టు, ఆగస్టు 1, ప్రభాతవార్త**



పూతలపట్టు మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని నేడు జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి వి. రవికుమార్ నాయుడు ఆకస్మికంగా సందర్శించి కార్యాలయ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో నిర్వహిస్తున్న పరిపాలనా రికార్డులు, నగదు పుస్తకాలు, హాజరు నమోదులు, వివిధ అభివృద్ధి పథకాల అమలు వివరాలు, ఫైళ్ల నిర్వహణ తదితర అంశాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా అన్ని రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరించి, పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలులో ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా ప్రజలకు సత్వర సేవలు అందించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కార్యాలయ నిర్వహణలో క్రమశిక్షణ, జవాబు దారీతనం పాటిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు.

## కనకనాచమ్మ జాతరకు ఆర్టీసీ బస్సులు

**కుప్పం, ఆగస్టు 1 ప్రభాతవార్త**

కుప్పం మండలం పెద్దవంకలో వెలసిన శ్రీ కనకనాచమ్మ ఆడిక ృతిక జాతర సందర్భంగా భక్తుల సౌకర్యార్థం ఈనెల 3వతేది సోమవారం కుప్పం ఆర్టీసీ డిపో నుంచి ప్రత్యేక సర్వీసులు నడుపుతున్నట్లు డిఎం లక్ష్మీనారాయణ తెలిపారు. ఉదయం 6గంటలనుంచే సర్వీసులు మొదలవుతాయన్నారు. వివరాలకు 7382825681నెంబరును సంప్రదించాలని కోరారు.

## హామీల అమలు ఘనత సిఎం చంద్రబాబుదే

**– పికెఎం ఉడా ఛైర్మన్ డాక్టర్ బిఆర్ సురేష్‌బాబు**

**గుడుపల్లె, ఆగస్టు 1 ప్రభాతవార్త**

ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్న ఘనత సిఎం చంద్రబాబునాయుడుకే దక్కుతుందని పికెఎం ఉడా ఛైర్మన్ డాక్టర్ బిఆర్ సురేష్‌బాబు పేర్కొన్నారు. శనివారం పేదల సేవలో కార్యక్రమంలో భాగంగా గుడికొత్తూరు గ్రామంలో ఆయన లబ్దిదారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ వృద్ధులు, వితంతువులకు ఒకేసారి పెన్షన్ నగదు 4వేలకు పెంచడం జరిగిందన్నారు. దివ్యాంగులకు 6వేలు, కిడ్నీ బాధితులకు 10వేలు, 15వేల వంతున అందిస్తున్నట్లు చెప్పారు. ప్రతినెలా1వతేది లేదా అంతకంటే ముందే ప్రజల ఇళ్ల తలుపు తట్టి పెన్షన్లను అందించేలా సిఎం చంద్రబాబు చర్యలు చేపట్టారన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల్లో లబ్ది కలిగిస్తామ న్నారు. కార్యక్రమంలో నేతలు రామచంద్ర, బాలు, రవి, రాజేంద్ర, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ ఎంపిటిసి కృష్ణన్ చొరవతో ఏళ్లనాటి సమస్య పరిష్కారం

**కుప్పం, ఆగస్టు 1 ప్రభాతవార్త**



మున్సిపల్ పరిధి కొత్తపేట బాషావీధిలో ఇరవై ఏళ్లుగా మురుగునీటి కాలువ లేక ప్రజలు ఇబ్బందులు పడేవారు. వర్షం వస్తే మురుగునీరు రోడ్డుపై నిలవడంతో పాటు దోమలకు నిలయంగా మారేది. ఈసమస్యకు శాశ్వతంగా పరిష్కరించాలని క్లస్టర్ ఇన్‌చార్జ్ కన్నన్ సోదరుడు మాజీ ఎంపిటిసి కృష్ణన్ తన సొంత నిధులతో మురుగునీటి కాలువ ఏర్పాటు పనులకు ముందుకువచ్చారు. శనివారం ఆయన దగ్గరుండి జెసిబి ద్వారా డ్రైన్‌కు పైపులైను ఏర్పాటు పనులను చేయించారు. దీంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ కృష్ణన్‌ను అభినందించారు. కార్యక్రమంలో యూనిట్ ఇన్‌చార్జ్ అప్పు(ముఖేష్), స్థానిక నేతలు పాల్గొన్నారు.

## 5న పాలిటెక్నిక్ ప్రవేశాలకు నేరుగా అడ్మిషన్లు

**కుప్పం, ఆగస్టు 1 ప్రభాతవార్త**

స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజ్‌లో మిగిలి ఉన్న సీట్లకు ఈనెల 5న నేరుగా అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ రామకృష్ణారావు తెలిపారు. సిఎస్ఇ, ఇసిఇ, ట్రిపుల్ఇ, ఎంఇసి కోర్సుల్లో చేరేందుకు పాలిసెట్ పరీక్ష రాసి సీటు రాని వారు పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు అర్హులన్నారు. ఫీజు ఏడాదికి ఎస్సీ,ఎస్టీలకు రూ4950, బిసి,ఓసిలకు రూ5700లు చెల్లించాలన్నారు. అభ్యర్థులు అన్ని రకాల ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలని కోరారు.



## నీట్..ఐఐటి..ఇఎపిసెట్‌లకు ఉచిత కోచింగ్

**– బిసిఎన్ గ్రూప్స్ ఛైర్మన్ బిసి నాగరాజ్**

**కుప్పం, ఆగస్టు 1 ప్రభాతవార్త**

బిసిఎన్ విద్యాసంస్థల అధ్వర్యంలో నిర్వహిస్తున్న కుప ్ం జూనియర్ కాలేజ్‌లో విద్యార్థులకు ఉచితంగా నీట్, ఐఐటి, ఇఎపిసెట్‌లో శిక్షణ ఇస్తున్నట్లు బిసిఎన్ గ్రూప్స్ ఛైర్మన్ డాక్టర్ బిసి నాగరాజ్ తెలిపారు. 2027సం॥లో ఐఐటి, నీట్‌లో సీట్ల సాధనే లక్ష్యంగా కార్యక్రమాలు చేపట్టామన్నారు. నలభై ఏళ్లుగా విద్యార్థులకు మెడిసిన్, ఇంజనీరింగ్ ప్రవేశ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్న ఆంజనేయులు సారధ్యంలో ప్రతిరోజూ శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. ఈ శిక్షణలో డాక్టర్ రాజశేఖర్‌మూర్తి, డేనియల్ పాల్గొంటారన్నారు.



## పెన్షన్ల పంపిణీలో కుప్పం మున్సిపాలిటీ టాప్

**కుప్పం, ఆగస్టు 1 ప్రభాతవార్త**

ప్రతినెలా 1న ప్రభుత్వం అందించే ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీలో కుప్పం మున్సిపాలిటీ మొదటి స్థానంలో నిలిచింది. మున్సి పల్ పరిధిలో 5425మందికి గాను 5101మందికి శనివారం ఉదయం 11గంటల కల్లా 94.03శాతం మేర పంపిణీ చేశారు. రెండో స్థానంలో నగరి, మూడో స్థానంలో శాంతిపురం మండలం నిలిచాయి. కుపం మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసరావు కుప్పం పట్టణంలో పలు ప్రాంతాల్లో పెన్షన్లను పంపిణీ చేశారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**శాంతిపురం, ఆగస్టు1 ప్రభాతవార్త**

శాంతిపురం 33/11 కెవి విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో ఆదివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని రెస్కో ఛైర్మన్ ప్రతాప్‌కుమార్, ఎండి సోమశేఖర్, డిఇ హిమ్మత్ సాగర్ తెలిపారు. టవర్ నిర్మాణ పనుల కారణంగా ఉదయం 9గంటలనుంచి మధ్యాహ్నం1 గంట దాకా సరఫరా ఉండదన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

## పెన్షన్ల పెంపు ఘనత సిఎం చంద్రబాబుదే

**శాంతిపురం, ఆగస్టు 1 ప్రభాతవార్త**

ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు పెన్షన్ల నగదు పెంచి ప్రతినెలా 1 న అందిస్తున్న ఘనత సిఎం చంద్రబాబునాయుడుకే దక్కుతుందని మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం పేదల సేవలో కార్యక్రమంలో భాగంగా ఆయన మండలంలోని వెంకటేపల్లి, సోగడబళ్ల, రేగడదిన్నేపల్లి, అనికెర క్రాస్, బ్రాహ్మణ కొతూ ్రు గ్రామాల్లో 126మందికి పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమ ప్రభుత్వం అన్నారు. ప్రజలకు సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయడం జరుగుతోందన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఉదయ్ కుమార్,రాజేంద్ర, మణి, గిరిధర్, మంజునాథ్, చంద్రకళ, సుగుణమ్మ, అనసూయ, నేతలు పాల్గొన్నారు.



# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు పలమనేరు, కుప్పం,

## రెండేళ్ల ప్రభుత్వపాలనపై ప్రజల్లో సంతృప్తి

**– ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్**

**చిత్తూరురూరల్, ఆగస్టు1 ప్రభాతవార్త:**



గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న రెండేళ్ల కూటమి ప్రభుత్వపాలనపై ప్రజల్లో సంతృప్తి వ్యక్తం అవుతోందని, ఇంటింటికి వెళుతున్న సమయంలో ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందని ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్ తెలిపారు. రెండేళ్ల ప్రభుత్వపాలన- ఇంటింటి ప్రచారం కార్యక్రమంలో భాగంగా శనివవారం చిత్తూరురూరల్ మండలం అనంతాపురం, శెట్టితంగాల్, పెరుమాళ్లకండ్రిగ, సిద్దంపల్లి గ్రామాల్లో ఎమ్మెల్యే స్థానిక నాయకులతో ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేసారు. రెండేళ్లలో చిత్తూరు నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ప్రజల వద్దకు వెళుతున్న సమయంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల పట్ల ప్రజలు సంతృప్తి, సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో పరిశీలకురాలు కుమారి, మండల పార్టీ అధ్యక్షుడు రఘు, కూటమినాయకులు చంద్రప్రకాష్, జయచంద్రనాయుడు, సికెలావణ్య, మోహన్‌రాజ్, అనురాధ గిరి, శ్యామ్, మంజూష్, మేషక్, శశికర్‌బాబు, కందస్వామి, స్థానికతెదేపాకమిటీలసభ్యులుతదితరులుపాల్గొన్నారు.

## ఉచిత విద్యుత్‌హామీని అమలు చేసి చూపింది వైఎస్సారే

**– కాంగ్రెస్ ఇన్‌చార్జ్ ఆవుల గోపి**

**కుప్పం, ఆగస్టు 1 ప్రభాతవార్త**



పాదయాత్ర సందర్భంగా రైతుల కష్టాలు తెలుసుకుని రైతులు దొరలు లాగా బ్రతకాలని ఉచితవిద్యుత్ హామీ ఇచ్చి సిఎంగా తన తొలి సంతకాన్ని ఉచిత విద్యుత్‌ఫైలుపై చేసిన ఘనత దివంగత సిఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డికే దక్కుతుందని కుప్పం నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ ఆవులగోపి పేర్కొన్నారు. శనివారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కుప్పం పర్యటనలో భాగంగా వసనాడు గ్రామంలో సిఎం చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఉచిత విద్యుత్ హామీ అమలు చేయలేదని చెప్పడం హాస్యాస్పదం అన్నారు. వైఎస్‌ఆర్ ఉచిత విద్యుత్ ఇచ్చారా లేదా అనేది స్థానిక తెదేపా నాయకులకు తెలియదా అని ప్రశ్నించారు. ఒక్క కుప్పం రెస్కో పరిధిలోనే రైతుల విద్యుత్ బకాయిలు రూ 150కోట్ల మేర మాఫీచేశారని అందులో అధికంగా లబ్ది పొందింది తెదేపా నేతలేనని పేర్కొన్నారు. ఉచిత విద్యుత్ ఒక్కటే కాకుండా ఆరోగ్యశ్రీ, పేద పిల్లల ఉన్నత చదువులకు ఫీజు రీఎంబర్స్‌మెంట్ పథకాలు అమలు చేశారన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం వ్యవసాయానికి తొమ్మిదిగంటల విద్యుత్ హామీ అమలు చేయాలన్నారు. అలాగే నిరుద్యోగ భృతి, 18-45 ఏళ్ల మహిళలకు ప్రతినెలా రూ 1500లు చెల్లించాలన్నారు. సమావేశంలో నేతలు కేశవరాజు, నిజామ్, మునస్వామి, ఇర్ఫాన్, గౌహర్ పాల్గొన్నారు.

## కృష్ణప్ప కుటుంబానికి న్యాయం చేయాలి

**పోలీసులకు వైసిపి నాయకులు ఫిర్యాదు**

**పలమనేరు, ఆగస్టు 1, ప్రభాతవార్త:**



పలమనేరు మున్సిపాల్టీ పరిధిలోని గడ్డూరు కాలనీ వద్ద ఆత్మహత్య చేసుకున్న వైసిపి కార్యకర్త కృష్ణప్ప కుటుంబానికి న్యాయం చేయాలని వైసిపి నాయకులు డిమాండ్ చేశారు. గడ్డూరు కాలనీకి చెందిన కృష్ణప్ప సమీపంలోని మామిడితోటలో జూలై 31న ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న విషయం తెల్సిందే. దీనిపై పలమనేరులో వైసిపి శ్రేణులు భగ్గుమన్నాయి. శనివారం ఉదయం భారీఎత్తున కార్యకర్తలు, నాయకులు పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేశారు. కృష్ణప్ప మృతికి ఇదే గ్రామానికి చెందిన తెలుగుదేశం నాయకుడు బూత్ కమిటీ అధ్యక్షుడు శీనప్ప కారణమని వెంటనే శీనప్పను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎస్ఐ స్వర్ణతేజకు ఫిర్యాదు చేశారు. ఆర్థిక పరిస్థితుల కారణంగా తాను ఇల్లు అమ్ముకుంటే శీనప్ప దౌర్జన్యంగా వచ్చి డబ్బులో వాటా ఇవ్వాలని బెదిరించాడని దీంతో మనస్థాపం చెందిన కృష్ణప్ప ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని ఆరోపించారు. తెలుగుదేశం నాయకుల అరాచకాలు రోజురోజుకూ మితిమీరిపోతున్నాయని వెంటనే శీనప్పను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సంఘటనపై సిఐ మోహన్‌రెడ్డి మాట్లాడుతూ కృష్ణప్ప మృతిపై అతని భార్య ఫిర్యాదు మేరకు ఇప్పటికే కేసు నమోదు చేశామని పోస్ట్ మార్టమ్ రిపోర్టు ఆధారంగా కేసు దర్యాప్తు చేసి బాధిత కుటుంబానికి న్యాయం చేస్తామని తెలిపారు. వైసిపి నాయకులు హేమంత్‌కుమార్‌రెడ్డి, బాలాజీనాయుడు, చెంగారెడ్డి, శ్యామ్, గోవిందరెడ్డి, సోమచంద్రారెడ్డి, ప్రహ్లాద తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ

**చిత్తూరురూరల్, ఆగస్టు 1 ప్రభాతవార్త:**



ప్రభుత్వపాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్ తెలిపారు. శనివారం చిత్తూరు రూరల్ మండలం సిద్దంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో విద్యార్థులకు నోటు పుస్తకాలు, విద్యాసామాగ్రిని ఎమ్మెల్యే పంపిణీ చేసారు. విద్యార్థులతో మాట్లాడి విద్యాబోధన, పాఠశాలో సౌకర్యాలు తదితర అంశాలపై ఆరా తీసి, విద్యార్థుల కోరిక మేరకు పాఠశాలలో సైకిల్ స్టాండ్ నిర్మిస్తామని హామి ఇచ్చారు. అలాగే పాఠశాల విద్యార్థుల కోసం నీటిశుద్ధి ప్లాంట్‌ను స్థానికనాయకులు చంద్రప్రకాష్, జయచంద్రనాయుడుల సహకారంతో పాఠశాలలో స్టేజ్ నిర్మాణం, మైక్‌సెట్ ఏర్పాటు చేయిస్తామన్నారు.

## ఫించన్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**చిత్తూరురూరల్, ఆగస్టు 1 ప్రభాతవార్త:**



ఎన్నికల హామిని అమలు చేస్తూ, దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఫించను సొమ్ములు అందిస్తున్న కూటమి ప్రభుత్వపాలన పట్ల ప్రజలు సంతృప్తిగా వున్నారని ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్ తెలిపారు. చిత్తూరు రూరల్ మండలం అనంతాపురం గ్రామంలో శనివారం ఎన్టీఆర్ భరోసా ఫించన్లను స్థానిక కూటమి నాయకులతో కలసి లబ్దిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి ఎమ్మెల్యే పంపిణీ చేసారు. వారితో ఆప్యాయంగా మాట్లాడి ఆరోగ్యపరిస్థితి, యోగక్షేమాలను అడిగి తెలుసుకొన్నారు. కార్యక్రమంలో ఎంపిడివో శ్రీనివాసులు, మండల పార్టీ అధ్యక్షుడు రఘు, పరిశీలకులు కుమారి, కూటమినాయకులు చంద్రప్రకాష్, జయచంద్రనాయుడు, సికె లావణ్య, అనురాధ గిరి, మోహన్‌రాజ్, శ్యామ్, మంజూష్, లీలావతి, మండల, గ్రామపంచాయతీతెదేపాకమిటీల సభ్యులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు పెన్షన్లతో ఆర్థిక సాయం

**రామకుప్పం, ఆగస్టు1 ప్రభాతవార్త**



సీఎం చంద్రబాబు నాయుడు నిరుపేదలు కుటుంబ పోషణకు భారం కాకూడదని పెన్షన్లతోనే ఆర్థిక సాయం అందిస్తున్నారని రాష్ట్ర గ్రంథాలయ డైరెక్టర్ మునిస్వామి జిల్లా నేత నారాయణ చారి మండల అధ్యక్ష, మాజీ అధ్యక్షులు వెంకటరమణ ఆనంద రెడ్డి,ఆంజనేయ రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఉదయం వృద్ధాప్య, వితంతు ,వికలాంగులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను ఇంటింటికి వెళ్లి అందజేశారు. 4 వేల నుంచి 15 వేల రూపాయలు వరకు ఏ ప్రభుత్వంలోనూ పెన్షన్లు అందించలేదన్నారు. ఇంతటి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన కూటమి ప్రభుత్వం సీఎం చంద్రబాబుకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కామరాజు నాయక్ ,సీతాపతి, రామ్మూర్తి, చిన్నకృష్ణ, చలపతి, గంట్లప్ప గౌడు, గుర్రప్ప, కృష్ణ నాయక్, జయశంకర్, చంద్రశేఖర్ రెడ్డి, విశ్వనాథ్ ,రఫీ,రవి రెడ్డి, టీవీ రవి, శంకరాచలం, బాలకృష్ణ, అవినాష్, వెంకటాచలం, బాలరాజు, సుబ్రి, ఆదిల్, మంజునాథ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## గత ప్రభుత్వం అభివృద్ధి లేకుండా... రాష్ట్రాన్ని ఎడారి చేసింది




వెంకటగిరి, ఆగస్టు 1 ప్రభాతవార్త: గత వైసిపి ప్రభుత్వం ఎలాంటి అభివృద్ధి చేయకుండా రాష్ట్రాన్ని దేవాలయం చేయించిందని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ తెలిపారు. వెంకటగిరి పట్టణంలోని టిడ్కో గృహాలు రాణి లబ్ధిదారులకు రెండు కోట్ల 60 వేల రూపాయల నగదును తిరిగి వారికి చెక్కులను అందజేశారు. షేర్ వాల్ టెక్నాలజీతో టిడ్కో గృహాలను తెలుగుదేశం ప్రభుత్వం నిర్మిస్తే వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత పనులను ఆపివేశారని తెలిపారు. గృహాలకు రంగును కూడా మార్చి వేశారని విమర్శించారు. టిడ్కో గృహాలు బదులు నివాసం యోగ్యంలేని చిన్నపాటి ఇల్లులను నిర్మించాలని తెలిపారు. గృహాలు రాని వారికి ఇప్పుడు నగదు ఇచ్చిన అర్హత ఉంటే మరల ఇస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు చెప్పారు. గత వైసిపి ప్రభుత్వం వ్యక్తం నుండి రాష్ట్రాన్ని ఇప్పుడిప్పుడే సీఎం చంద్రబాబు నాయుడు అభివృద్ధి బాటలో నడిపిస్తున్నట్లు చెప్పారు. కొత్తగా నిర్మించిన గృహాలను ఆయన ప్రారంభించారు. లబ్ధిదారులకు చెక్కులు, కొత్త గృహాలకు ఇంటి తాళాలు, రిజిస్ట్రేషన్ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈఈ సతీష్ బాబు, మున్సిపల్ కమిషనర్ ఈగ కిరణ్, ఏఎంసీ చైర్మన్ విశ్వనాథం, మాజీ ఏఎంసీ చైర్మన్ రాజేశ్వరరావు, పట్టణ పార్టీ అధ్యక్షులు సత్యనారాయణ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రాజేశ్వరరావు, పద్మశాలి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# సూళ్ళూరుపేట డివిజన్

## ఎంపీడీవో వర్సెస్...ఎంపీపీ భర్త

### -బిల్లులపై ఇద్దరి మధ్య రచ్చ

వెంకటగిరి, ఆగస్టు 1 ప్రభాతవార్త: ఎంపీడీవో గుణశేఖర్ రెడ్డి, ఎంపీపీ భర్త శివారెడ్డి మధ్య బిల్లుల విషయమై రచ్చ జరిగినట్లు చర్చి అంశంగా మారింది. మండల పరిషత్ కార్యాలయంలో ఫర్నిచర్ కొనుగోలు, వుడ్ వర్క్ కు సంబంధించి ఎంపీపీ భర్త బిల్లులు పెట్టమని ఎంపీడీవో కోరినట్టు తెలిసింది. అయితే సక్రమంగా ఉంటేనే బిల్లులు పెడతానని పెడతాను లేకపోతే పెడతానని ఎంపీడీవో ఎంపీపీ భర్తతో చెప్పినట్లు తెలుస్తోంది. అయితే ఇంకా గోకులం షెడ్‌లో తదితర బిల్లులు పెట్టమని ఎంపీడీవో పై ఆయన ఒత్తిడి తెచ్చినట్లు తెలిసింది. బిల్లులు చేస్తానని ఎంపీడీవో చెప్పడంతో ఎంపీపీ భర్త ఆయన మీద ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. ఒక దశలో ఎంపీడీవోను కొట్టేందుకు బరితెగించినట్లు ఉద్యోగులు వాపోతున్నారు. ఎంపీపీ భర్త తీరుపై ఉద్యోగ సంఘాల వారు మండిపడుతున్నారు. నిబంధనల ప్రకారం బిల్లులు చేస్తానని ఎంపీడీవో తెలిపారు. సక్రమంగా లేకుంటే బిల్లులు చేయనని ఎంపీపీ భర్తకు చెప్పినట్లు తెలిపారు. కాగా ఎంపీడీవోపై తాను దౌర్జన్యం చేయలేదని ఎంపీపీ భర్త తెలిపారు. బిల్లులు చేయమని తను కోరానని దూషించలేదని చెప్పారు.

## పద్మావతి వర్సిటీలో ఈఈఈ విభాగం అసోసియేషన్ ప్రారంభం

తిరుపతి,ఆగస్ట్ 1ప్రభాతవార్త: పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్ టెక్నాలజీలోని ఎలక్ట్రికల్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగం అసోసియేషన్ ప్రారంభోత్సవమైంది. ఈ కార్యక్రమానికి ఆచార్య వై. భవాని ప్రసాద్, ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓఈటీ డైరెక్టర్ ఆచార్య పి. మల్లికార్జున,ఈఈఈ విభాగం కోఆర్డినేటర్ అసోసియేషన్ అధ్యక్షురాలు డాక్టర్ డి. హిమబిందు,ఉపాధ్యక్షులు డాక్టర్ డి. నర్మిత,ఎం. శివ కుమార్,కార్యదర్శి సి.వి. శ్వేత,సంయుక్త కార్యదర్శులు జి. నాగ లహరి,అనుశ్రీ. తదితరులు పాల్గొన్నారు.

## దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా పెన్షన్లు : ఎమ్మెల్యే



వెంకటగిరి, ఆగస్టు 1 ప్రభాతవార్త: దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా అత్యధికంగా పెన్షన్లు ఇస్తున్నట్లు ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ తెలిపారు. వెంకటగిరి పట్టణం రెండో వార్డు బీసీ కాలనీలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను ఎమ్మెల్యే పంపిణీ చేశారు.ప్రతి నెల ఒకటో తేదీ లబ్ధిదారుని ఇంటికి వెళ్లి పెన్షన్లు అందిస్తున్నట్లు తెలిపారు. ఒకటో తేదీ సెలవు అయితే ముందు రోజే ఇంటికి వెళ్లి పెన్షన్ ఇస్తున్నామని తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా పెన్షన్లను ఇస్తున్నామని తెలిపారు. గత వైసిపి ప్రభుత్వం పేదలను పట్టించుకోలేదని విమర్శించారు. పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ తెలిపారు. వెంకటగిరి పట్టణం బంగారు పేటలో కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు అయింది సందర్భంగా ఇంటింటికి తిరిగి అమలు చేస్తున్నారు. సంక్షేమ పథకాలు గురించి కరపత్రాలు పంపిణీ చేసి ఎమ్మెల్యే వివరించారు. కూటమి ప్రభుత్వంలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ ఈగ కిరణ్, ఏఎంసి చైర్మన్ విశ్వనాథం, మాజీ ఏఎంసి చైర్మన్ రాజేశ్వరరావు, పట్టణ పార్టీ అధ్యక్షుడు సత్యనారాయణ, పద్మశాలి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ గంగాధర్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రాజేశ్వరరావు, నాయకులు శ్రీనివాసులు, చెంగారావు, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ సభ్యుల ఆస్తిని...అడ్డగోలుగా పంచకండి!

చిట్టమూరు, ఆగస్టు 1 ప్రభాతవార్త: అసలే తండ్రిని కోల్పోయి సర్వం కోల్పోయాం ఆపై పెద్దన్న పాత్ర పోషించాల్సిన అన్న పాత్రలో ఉన్న వ్యక్తి ఏకంగా కుటుం ఆస్తిపై కన్నేశాడు. ఇంకేముంది తనకున్న పలుకుబడితో కూటమనేతల ప్రోత్బలంతో రెవెన్యూ యంత్రాంగాన్నే కన్నేసిన అతడు ఏకంగా అనుభవ దారులు పేర్లు ఉన్నచోట తమ పేరు జత చేర్చుకుని తమకు పట్టాదారు పాసుబుక్ మంజూరు చేయాలని రెవెన్యూ అధికారులను ముప్పుతెప్పులు పెడుతున్న విషయం గత మూడు నెలలుగా దర్శనమిస్తుంది. ఈ నేపథ్యంలో విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు శనివారం మండల రెవెన్యూ కార్యాలయానికి చేరుకుని ఈ భూమి తమ కుటుంబ ఆస్తిగా గుర్తించాలని ఇప్పటికే కోర్టులో వివాదాల్లో ఉందని తెలియజేశారు. కుటుంబ సభ్యుల వివరాల మేరకు ఎం జంగాలపల్లి రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 20-1, 20-6, 42-4 లో తన తండ్రి తలారి చెంచయ్య, అవ్వ తలారి శంకరమ్మ లపై భూమి కొనుగోలు ఉంది. అయితే తలారి కుటుంబంలో పెద్దవాడైన విజయ్ కుమార్ ఆ భూములు తన సొంతం చేసుకునేందుకు రెవెన్యూ అధికారులను ప్రసన్నం చేసుకుని అనుభవదారు రికార్డులు సైతం తారుమారు చేసి ప్రస్తుతం పట్టాదారు పాస్ పుస్తకం కోసం అధికారులను బెదిరింపులు గురి చేస్తున్న విషయం చిట్టమూరులో సంచలనగా మారింది. విషయంపై కుటుంబ సభ్యులైన తలారి శేషయ్య పిజిఆర్ఎస్‌తో పాటు కోర్టులో అప్పీలు చేసినప్పటికీ స్థానికంగా ఉన్న రెవెన్యూ కార్యాలయంలో తమకు అన్యాయం జరుగుతుందని భావన ఆయన వ్యక్తం చేస్తున్నాడో బాధాకరం. శేషయ్యతో పాటు రెవెన్యూ కార్యాలనుకొచ్చిన వారి సోదరులు సైతం ఇదే విషయాన్ని స్థానిక తహసిల్దార్ రామయ్య ముందు లిఖితపూర్వకంగా రాసి తమ అభిప్రాయాలను వినిపించి తమ కుటుంబ సభ్యుల మీద ఉన్న భూమిని కుటుంబ సభ్యుల్లో వేరే ఎవరికీ పట్టా చేయరాదంటూ వినత పత్రం అందజేశారు. తాసిల్దార్ రామయ్య స్పందిస్తూ కుటుంబ సభ్యుల అనుమతి లేకపోతే ఎవరికి వ్యక్తిగతంగా పట్టాల మంజూరు చేయమని ఈ సందర్భంగా ప్రభాతవార్తకు తెలియజేశారు. ఒకవేళ కుటుంబ సభ్యుల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోకపోతే రెవెన్యూ కార్యాలయం సిబ్బంది తీవ్ర పరిణామాలు ఎదుర్కొనే పరిస్థితులు లేకపోలేదని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు.



## సూళ్లూరుపేటలో మహిళా ఓటర్లే ఆధిక్యం

### - తడ మండలం ప్రథమ స్థానం

సూళ్లూరుపేట, ఆగస్టు 1 ప్రభాతవార్త: సర్ ప్రక్రియ పూర్తయిన తర్వాత ముసాయిదా ఓటర్ల జాబితాను అధికారులు విడుదల చేశారు. ఈ జాబితా ప్రకారం సూళ్లూరుపేట నియోజకవర్గంలో ప్రస్తుతం 2,15,338 ఓటర్లు ఉన్నారు. సర్ ప్రక్రియ జరగకముందు నియోజకవర్గంలో 2,42,284 ఓటర్లు ఉండేవారు. ప్రస్తుత గణాంకాల ప్రకారం నియోజకవర్గంలో 2,15,338 ఓటర్లలో పురుషులు 1,04,870 మహిళలు 1,10,454 మంది ఉన్నారు. సర్‌లో భాగంగా 27,946 ఓట్లను ప్రస్తుతానికి జాబితా నుంచి అధికారులు తొలగించారు. ప్రస్తుతం ఉన్న తాజా లెక్కల ప్రకారం 31,798 మంది ఓటర్లతో తడ మండలం ప్రథమ స్థానంలో ఉంది. బిఎల్ఓలు ఇంటింటికి తిరిగి చేసిన గణాంకల ప్రకారం ఓటర్ల జాబితాలో డబుల్ ఎంట్రీలు, మరణించిన వారు, ఇతర కారణాల నిమిత్తం ఇక్కడ అందుబాటులో లేని ఓటర్లను జాబితా నుంచి తొలగించినట్లు అధికారులు వివరించారు. ముసాయిదా జాబితాలో తమ ఓట్లు లేని పక్షంలో తిరిగి జాబితాలో చేర్చుకోవచ్చని అధికారులు తెలిపారు. ప్రస్తుత గణాంకాల ప్రకారం నియోజకవర్గంలోని ఓజిలిలో 39 పోలింగ్ కేంద్రాలలో 12,376 మంది పురుషులు, 12,827 మంది మహిళలు, ఇద్దరు ఇతరులు మొత్తం 25, 205 ఓట్లు ఉన్నాయి. పెళ్లకూరులో 36 పోలింగ్ కేంద్రాల్లో 11,978 మంది పురుషులు, 12391 మంది మహిళలు, ఇతరులు ఒకరు మొత్తం 24,370 మంది ఓటర్లుగా ఉన్నారు. దొరవారి సత్రంలో 41 పోలింగ్ కేంద్రాల్లో 12,781 మంది పురుషులు, 13,489 మంది మహిళలు, ముగ్గురు ఇతరులు మొత్తం 26,273 మంది ఓటర్లుగా నమోదయి ఉన్నారు. తడలో 43 పోలింగ్ కేంద్రాల్లో 157 మంది పురుషులు, 16,081 మంది మహిళలు మొత్తం 31,798 ఓటర్లుగా ఉన్నారు. నాయుడుపేట రూరల్ పరిధిలో 37 పోలింగ్ కేంద్రాల్లో 11,730 మంది పురుషులు, 12,493 మంది మహిళలు, ఇతరులు ఒకరు మొత్తం 24,224 మంది ఓటర్లుగా ఉన్నారు. నాయుడుపేట మున్సిపాలిటీ పరిధిలో 40 పోలింగ్ కేంద్రాల్లో 13,235 మంది పురుషులు, 14,611 మంది మహిళలు,ఇతరులు ముగ్గురు మొత్తం 27,849 మంది ఓటర్లుగా ఉన్నారు. సూళ్లూరుపేట రూరల్ పరిధిలో 34 పోలింగ్ కేంద్రాల్లో 12,226 మంది పురుషులు, 12,649 మంది మహిళలు మొత్తం 24,875 మంది ఓటర్లుగా ఉన్నారు. సూళ్లూరుపేట మున్సిపాలిటీ పరిధిలో 43 పోలింగ్ కేంద్రాలలో 14,827 మంది పురుషులు, 15,913 మంది మహిళలు, ఇతరులు నలుగురు ఓటర్లుగా నమోదు ఉండగా మొత్తం 30,744 మంది ఓటర్లుగా ఉన్నారు.

## సంక్షేమంలో ఏపీ దేశానికే ఆదర్శం : ఎమ్మెల్యే



తిరుపతి కార్పొరేషన్, ఆగస్టు 1 ప్రభాతవార్త: సంక్షేమంలో దేశానికే మన రాష్ట్రం ఆదర్శంగా నిలుస్తున్నదని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చెప్పారు. పేదలకు అత్యధిక పెన్షన్ ఇస్తూ ఆర్థిక భరోసా కల్పిస్తున్న ఘనత సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, యువ నాయకులు లోకేష్ లకే దక్కుతుందని కల్పిస్తున్నారని ఆయన తెలిపారు. 42వ డివిజన్ పరిధిలోని సూరయ్యకట్టలో లబ్ధిదారులకు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, ఇంచార్జ్ కమిషనర్ శారదా దేవి, ఎన్డీఏ కూటమి నాయకులతో కలిసి పింఛన్లు పంపిణీ చేశారు. పింఛను ఎవరు అందిస్తున్నారని లబ్ధిదారులను ఎమ్మెల్యే అడగగా సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ లు అందిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంపై పది లక్షల కోట్లు అప్పు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పెట్టి వెళ్ళినా ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పెంచిన పెన్షన్ ను ప్రభుత్వం అందిస్తున్నదని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. అలాగే సూపర్ సిక్స్ అమలు చేసి ఇచ్చిన మాటను ఎన్డీఏ కూటమి ప్రభుత్వం నిలబెట్టుకుంటున్నదని ఆయన చెప్పారు. సంక్షేమం, అభివృద్ధికి సమ ప్రాధాన్యత ఇచ్చి రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళుతున్న సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ లకు ప్రజలు అండగా ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ అమరయ్య, టిడిపి ఇంచార్జ్ జేబి శ్రీనివాస్, గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్ పర్సన్ సుగుణమ్మ, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి, గంగమ్మ గుడి చైర్మన్ మహేష్ యాదవ్, డిప్యూటీ మేయర్ ఆర్సీ మునికృష్ణ తదితరులు పాల్గొన్నారు. కార్పొరేషన్ లో 18వేల రెండు వందల మందికి 8 కోట్లా 9 లక్షలా 27 వేలు ప్రతి నెలా అందిస్తున్నట్లు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు వెల్లడించారు.

## ఘంటసాల విగ్రహానికి నివాళి



తిరుపతి,ఆగస్ట్ 1ప్రభాతవార్త: అమర గాయకుడు ఘంటసాల వెంకటేశ్వరరావు అభిమానులు తిరుపతిలోని ఆయన విగ్రహానికి ప్రతి నెల ఒకటవ తారీఖున పాలాభిషేకం నిర్వహించి పూలమాలలతో నివాళులు అర్పిస్తున్నారు. శనివారం ఉదయం రాయలసీమ రంగస్థలం చైర్మన్ గుండాల గోపీనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ఘంటసాల విగ్రహాన్ని శుభ్రం చేసి అనంతరం పాలాభిషేకం నిర్వహించి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.ఈ సందర్భంగా ఘంటసాల అభిమాని బుజ్జమ్మని ఘనంగా సత్కరించారు.అనంతరం గోపీనాథ్ రెడ్డి మాట్లాడుతూ ఘంటసాల గాత్రం అజరామజరమని తెలుగు భాష ఉన్నంతకాలం ఆయన పాటలు చిరస్మరణీయంగా ఉంటాయన్నారు. ఆయనపై ఉన్న అభిమానంతో ప్రతినెల ఆయనను స్మరించుకుంటూ ఆయన విగ్రహానికి నివాళి అర్పింస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఘంటసాల అభిమానులు డాక్టర్ విద్వాన్ కస్పా పద్మనాభం, సింగంశెట్టి సుబ్బరామయ్య, సురేంద్ర రాజు, కొట్టే సుబ్రమణ్యం రెడ్డి, టీచర్ తిరుమలయ్య, వెంకటేష్, పురోహితుడు సురేష్ స్వామి, పోలే జనార్దన్ రెడ్డి, కుప్పిరెడ్డి రామకృష్ణ, పెరియార్ స్వామి రామ్ కుమార్, మిట్టపల్లి బ్రహ్మానందం, ఏ వన్ మస్తాన్, తొండమనాటి సుబ్రహ్మణ్యం రెడ్డి, ఎల్ కృష్ణయ్య,, మధు, నాగరాజు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పద్మావతి వర్సిటీలో సదస్సు



తిరుపతి,ఆగస్ట్ 1ప్రభాతవార్త: పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం లోని ఇన్‌స్టిట్యూషన్ ఇన్నోవేషన్ కౌన్సిల్ ఆధ్వర్యంలో లీన్ స్టార్టప్ మినిమమ్ వయబుల్ ప్రొడక్ట్ అంశంపై శనివారం మెంటరింగ్ సెషన్ నిర్వహించారు. ఈకార్యక్రమానికి అమిటీ యూనివర్సిటీ ప్రొఫెసర్ ఆఫ్ ప్రాక్టీస్ డాక్టర్ కె. ఉదయ గౌరి శంకర్ రిసోర్స్ పర్సన్‌గా హాజరై, ఆధునిక పారిశ్రామికవేత్తలకు అవసరమైన లీన్ స్టార్టప్ విధానం, మినిమమ్ వయబుల్ ప్రొడక్ట్ భావన, వ్యాపార ఆలోచనలను తక్కువ వ్యయంతో పరీక్షి ంచి మార్కెట్ అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేసే విధానాలపై సమగ్రంగా వివరించారు. పారిశ్రామిక రంగంలో విజయాన్ని సాధించాలంటే వినూత్న ఆలోచనలతో పాటు సమస్యలను గుర్తించి వాటికి ఆచరణాత్మక పరిష్కారాలను అందించే దృక్పథాన్ని అలవర్చుకోవాల్సిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు. ఈ కార్యక్రమంలో ఐఐసీ కన్వీనర్ ఆచార్య చండి కుమారి,ఐపీఆర్ యాక్టివిటీ కోఆర్డినేటర్ ఆచార్య ఎస్. మాధురి పరదేశి,డాక్టర్ వి. రామకృష్ణ, అసిస్టెంట్ ప్రొఫెసర్, ఈసీఈ విభాగం సమన్వయం చేశారు.

## మాతమ్మను దర్శించుకున్న మాజీ మంత్రి రోజా



పుత్తూరు(నగరి), ఆగస్టు 1 ప్రభాతవార్త : నగరి రూరల్ మండలం పరిధిలోని ఎం.కొత్తూరు ఎఎడబ్ల్యు గ్రామంలో శనివారం జరిగిన గ్రామ దేవత శ్రీ మాతమ్మ తిరునాళ్లలో పర్యాటక శాఖ మాజీ మంత్రి, వైసిపి నగరి నియోజకవర్గ సమన్వయకర్త ఆర్.కె.రోజా పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో సుభిక్షంగా వుండాలని అమ్మవారిని ప్రార్థించారు. అనంతరం గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు రోజాకు ఘనస్వాగతం పలికారు. శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర రాజధాని నిర్మాణానికి నష్టం కలిగిస్తున్న ప్రకటనలు

### - రాయలసీమ మేధావుల వేదిక కన్వీనర్ ఎం.పురుషోత్తమ్‌రెడ్డి




తిరుపతి హెల్త్, ఆగస్టు 1 ప్రభాతవార్త: ఏపీ ప్రభుత్వం రాజధాని అమరావతి నిర్మాణాన్ని రోజుకొక ప్రకటన వలన రాష్ట్రానికి రాజధాని నిర్మాణానికి తీవ్ర నష్టం జరుగుతుందని రాయలసీమ మేధావుల వేదిక కన్వీనర్ ఎం. పురుషోత్తమ్‌రెడ్డి అన్నారు. శనివారం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. లోక్‌సభలో ఎంపీ డాక్టర్ తనుజారాణి ప్రశ్నలకు కేంద్రం ఇచ్చిన సమాధానాలు చూస్తే రాజధాని నిర్మాణం పట్ల ప్రభుత్వ ఆలోచనలు తిరోగమన దిశలో ఉన్నట్లు అర్థమవుతోందని, రాజధాని నిర్యాణానికి ఇప్పటివరకు కేంద్రం ఇచ్చిన నిధులు, యుటిలైజేషన్ సర్టిఫికెట్, ప్రపంచ బ్యాంకు ఇవ్వబోతున్న రూ.15 వేల కోట్ల రుణం తీసుకునే ఒప్పందంలో ఒకే రాజధానిగా అమరావతి ఉంటుందా? ల్యాండ్ పూలింగ్ రైతులకు కౌలు ఇవ్వడానికి నిధుల మంజూరుకు సంబంధించి అడిగిన ప్రశ్నకు బదులిచ్చిన కేంద్ర ప్రభుత్వం, తమ దగ్గర ఏ సమాచారం లేదని తేల్చి చెప్పిందని, దీంతో రాజధాని నిర్మాణంపై ఎక్కడా స్పష్టత లేకుండా పోయిందని అన్నారు. తొలుత 50 వేల ఎకరాల్లో రాజధాని అద్భుత నగరం అన్నారు. ఆ తర్వాత మరో 50 వేల ఎకరాలు ఇవ్వకపోతే, రాజధాని నగరం కేవలం మున్సిపాలిటీగా మారిపోతుందని చెప్పడం కూడా అర్థరహితం అని, దీంతో రాజధానిపై సీఎం చంద్రబాబుకు ఒక ఒక స్పష్టమైన వైఖరి ఉన్నదా? లేదా? అన్న సందేహం కలుగుతోందని అన్నారు.

## ప్రసన్న వెంకటేశ్వరునికి తిరుచ్చి వాహనసేవ



వడమాలపేట, ఆగస్టు 1 ప్రభాతవార్త: అప్పలాయగుంటలో అభయహస్తంతో వెలసిన శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామివారికి శనివారం ఊంజల్‌సేవ, తిరుచ్చి వాహన సేవ వైభవంగా జరిగింది. వేకువ జామున సుప్రభాతసేవతో స్వామివారిని మేల్కొలిపిన అర్చకులు, నిత్యకైంకర్యాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిఒచారు. అనంతరం భక్తులు సర్వదర్శనం చేసుకున్నారు. సాయంత్రం 4 గంటలకు ఉభయదేవేరులతో పాటు స్వామివారి ఉత్సవమూర్తులను ఊయాలలో కొలువుదీర్చగా గంటపాటు సిద్విలాసంగా ఊయలలూగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. తిరుచ్చి వాహనాన్ని అధిరోహించిన శ్రీవారు మాడా వీధుల్లో విహరించారు. భక్తులు ధూపదీప నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ అధికారి వేణుగోపాల్, అర్చకులు తిప్పయ ఆచార్యులు, టీటీడీ సిబ్బంది పాల్గొన్నారు.

## పలమనేరులో వైభవంగా శాకంబరీ ఉత్సవాలు



పలమనేరు, ఆగస్టు 1, ప్రభాతవార్త: పలమనేరులో శాకంబరీ ఉత్సవాలు శనివారం వైభవంగా జరుపుకున్నారు. వివిధ ఆలయాల్లో విగ్రహాలను కూరగాయలతో అలంకరించి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. పాతపేట కనక దుర్గమ్మ ఆలయం, గంగమ్మగుడి వీధిలోని వెంకటేశ్వరుని గుడి, ఈశ్వరుని గుడి. గంగమ్మగుడి, వాసవీ కన్యకా పరమేశ్వరి గుడి, మారెమ్మగుడి, బజారు వీధిలోని సీతా రామాంజనేయ స్వామి గుడి. కోదండరామాలయ భజన మందిరం, వినాయకునిగుడి, వేణుగోపాలస్వామి గుడి, ఓం శక్తి మాత గుడి, పలమనేరు సమీపంలోని వేదనారాయణస్వామి ఆలయం విగ్రహాలను వివిధ రకాల కూరగాయలు, పూలు, విద్యుత్ దీపాలతో అలంకరించారు. మహిళలు పసుపు కుంకుమలతో, టెంకాయ కర్పూరాల హారతులిచ్చి పూజలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో వచ్చి ఆయా దేవాలయాలు సందర్శించి తీర్థ ప్రసాదాలు అందుకున్నారు.

## గోవింద నామంతో నగరం పులకింత



తిరుపతి,ఆగస్ట్ 1ప్రభాతవార్త: పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుపతి నగరం శనివారం తెల్లవారుజామున భక్తి పారవశ్యంలో మునిగి పోయింది. బ్రహ్మ ముహూర్తానికే భక్తులు సంప్రదాయ వస్త్రధారణలో, నుదుటిపై గోవింద నామాలతో గోవిందరాజస్వామి ఆలయం ఎదురుగా ఉన్న ఆంజనేయ స్వామి ఆలయం వద్దకు చేరుకుని శ్రీహరి నామస్మరణల మధ్య మేళతాళాలు, మంగళ వాయిద్యాల నాదంతో నగర సంకీర్తన ఘనంగా సాగింది. సంకీర్తన అనంతరం భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేసి కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో ముగించారు. ఈ కార్యక్రమంలో నగర సంకీర్తన మండలి సభ్యులు, ప్రముఖ ప్రవచనకర్త చంద్రమోళి, మునెప్ప గారి మునినాథరెడ్డి, సింగంశెట్టి సుబ్బరామయ్య, సురేంద్ర రాజు, శ్రీనివాసరాజు, సూర్యనారాయణ రాజు, గుండాల గోపీనాథ్, అన్నూరు మునిరత్నమాచారి, పురుషోత్తమ యాదవ్, రాజేంద్రన్, తొండమనాటి సుబ్రహ్మణ్యం రెడ్డి, మిట్టపల్లి బ్రహ్మానందం, అరుణమ్మ, జయమ్మ, విజయ కుమారి, అమరావతి, పావని, ఉషశ్రీ,రేవతి, ఉమా జి, పద్మ, వై పద్మావతి, సిద్ధమ్మ, ధనమ్మ, కల్పన, నాగరాజామ్మ, పద్మావతి, కళ్యాణి, సుశీలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఇంట్లోకి దూరిన కొండచిలువ

### - అప్రమత్తమైన అటవీశాఖ అధికారులు



నాగలాపురం, ఆగస్టు 1 ప్రభాతవార్త: నాగలాపురం మండలం నందనం గ్రామంలో ఓ ఇంట్లోకి కొండ చిలువ దూరడంతో శనివారం స్థానికంగా కలకలం రేగింది. గ్రామానికి చెందిన మనోజ్ ఇంటి సమీపంలోని పొలంలోని బావి ప్రాంతం నుంచి వచ్చిన కొండ చిలువ ఇంట్లోకి ప్రవేశించి బాతురూంలో కొండ చిలువను గమ నించిన కుటుంబ సభ్యులు ఒక్క సారిగా భయాందోళనకు గురయ్యారు. వెంటనే మనోజ్ అటవీశాఖ అధికారులకు సమాచారం అందించగా స్పందించిన అటవీశాఖ సిబ్బంది కొండ చిలువను సురక్షితంగా పట్టుకున్నారు. అటవీ ప్రాంతంలో విడిచిపెట్టేందుకు అధికారులు తరలించారు. అటవీశాఖ అధికారులు సకాలంలో స్పందించి కొండ చిలువను సురక్షితంగా పట్టుకోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.

## నిత్యఅన్నదానంకు రూ.2 లక్షలు విరాళం



కాణిపాకం, ఆగస్టు 1 ప్రభాతవార్త: కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయకస్వామి దేవస్థానంలో అమలు జరుగుతున్న శాశ్వత నిత్యఅన్నదాన పథకంకు ఇద్దరు భక్తులు రూ.2 లక్షలను శనివారం విరాళంగా అందజేశారు. ఈ మేరకు గుంటూరు తాడేపల్లికి చెందిన రామ్మోహన్‌రావు, తూర్పు గోదావరి జిల్లా బ్రహ్మణ గూడెంకు చెందిన సూర్యనారాయణ అనే భక్తులు వేరువేరుగా కాణిపాకం ఆలయంకు రూ.1 లక్ష 116 రూపాయలు వంతుల అందజేశారు. ఈ మొత్తంను దాతలు కుటుంబసభ్యులతో కలిసి ఆలయ ఇఒ పెంచల కిషోర్‌కు అందజేశారు. దాతలకు ఆలయ సంప్రదాయం ప్రకారం స్వామి వారి ప్రత్యేక దర్శనం కల్పించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో టెంపుల్ ఇన్స్‌పెక్టర్ బాలాజీ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## "వార్త"చిత్రం

### కలిస్తే ఇదేనా భద్రత...విష్ణునివాసంలో కుక్కల గోల



గ్రామసింహాల బెడద తీవ్రమవుతున్న నేపథ్యంలో టిటిడి విష్ణునివాసంలో యాత్రికులతో బాటు ఓ కుక్క కూడా సేదదీరడం అందరినీ ఆశ్చర్యపరిచింది. వందలసంఖ్యలో హాల్‌లోనే ఉంటున్న యాత్రికుల మధ్యలో నిద్రపోతున్నా టిటిడి సెక్యూరిటీ సిబ్బంది దానివైపు వెళ్ళి తరిమివేయడంలో ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారు. నిద్రిస్తున్న కుక్కలేచి యాత్రికుల మధ్యలో పరుగులుతీస్తే పరిస్థితి ఏంటనేది ఆందోళనకరమే. కిశోర్, ఫోటోగ్రాఫర్ -తిరుపతి

## ఘనంగా ఐఐఐటీ శ్రీసిటీ స్నాతకోత్సవం

### -ముఖ్య అతిథిగా పాల్గొన్న భారత్ బయోటెక్ ఎండీ సుచిత్ర ఎల్లా

### -328 మంది విద్యార్థులకు డిగ్రీలు ప్రదానం




సత్యవేడు, ఆగస్టు 1 ప్రభాతవార్త: శ్రీసిటీలోని జాతీయ విద్యాసంస్థ ఇండి యన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ(ఐఐఐటీ) 10వ స్నాతకోత్సవం శనివారం ఘనంగా జరిగింది. ఇందులో 10 మంది పీహెచ్‌డీ పరిశోధకులు, 318 మంది బీటెక్ విద్యార్థులు కలిపి మొత్తం 328 మందికి సంస్థ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎస్ఆర్ మహదేవ్ ప్రసన్న డిగ్రీ పట్టాలను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి భారత్ బయోటెక్ మేనేజింగ్ డైరెక్టర్, పద్మభూషణ్‌పురస్కార గ్రహీత సుచిత్ర ఎల్లా ముఖ్య అతిథిగా హాజరై స్నాతకోత్సవ న్యాసం చేశారు. చైర్‌పర్సన్ ప్రొఫెసర్ రమేష్, వెంకటేశ్వరన్ కార్యక్రమానికి అధ్యక్షత వహించగా శ్రీసిటీ చైర్మన్ శ్రీనిరాజు, ఇతర గవర్నింగ్ బోర్డు సభ్యులు, అధ్యాపకులు, విద్యార్థులు తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ బ్యాచ్‌లో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ నుంచి 248 మంది, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ నుంచి 70 మంది పట్టభద్రులయ్యారు. అత్యుత్తమ విద్యా ప్రతిభ కనబరచిన బిశ్వజీత్ సాహూ, వరుణ్ రాకేష్‌లకు స్వర్ణ పతకాలు ప్రదానం చేశారు.

# శ్రీకాళహస్తి డివిజన్

## ఘనంగా ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు




తొట్టంబేడు ఆగస్టు 1 ప్రభాతవార్త : శ్రీకాళహస్తి ఐసీడీఎస్ ప్రాజెక్టు, తిరుపతి జిల్లా ఆధ్వర్యంలో ఆగస్టు 1 నుండి 7 వరకు నిర్వహిస్తున్న ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా ఎన్‌టీఆర్ నగర్ అంగన్‌వాడీ కేంద్రంలో అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి సీడీపీఓ శాంతి దుర్గ,సూపర్వైజర్ భాగ్యలక్ష్మి ,టాటా ట్రస్ట్ - విజయవాహిని చారిటబుల్ ఫౌండేషన్ ప్రోగ్రామ్ అసోసియేట్ వి.లక్ష్మి పాల్గొని తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిడిపిఓ శాంతి దుర్గ మాట్లాడుతూ పుట్టిన గంటలోపే శిశువుకు తల్లిపాలు ఇవ్వడం శ్రేయస్కరం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాలిచ్చే తల్లులు, గర్భిణీ మహిళలు ఉత్సాహంగా పాల్గొని తల్లిపాలపై అవగాహన పొందారు.

## 2 ఏళ్ల నమ్మకం పేరుతో ఇంటింటి ప్రచారం



ఏర్పేడు,ఆగస్టు 1 ప్రభాతవార్త: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 2 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా ప్రజల నమ్మకం సంక్షేమం, అభివృద్ధి ఇంటింటి ప్రచారంను తెలుగుదేశం నాయకులు చేపట్టారు.ఏర్పేడు మండలం మర్రి మంద గ్రామంలో మైనార్టీ కుటుంబాలు షేక్.షర్మిల ఇంటికి వెళ్లి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అత్తూరు గిరి ప్రసాద్ రెడ్డి, అత్తూరు కేశవ రెడ్డి, వల్లేటి కేశవులుతదితరులు పాల్గొన్నారు.

## అగ్నికి ఆహుతైన గడ్డివామి



శ్రీకాళహస్తి రూరల్, ఆగస్ట్ 1 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి మండలం అక్కుర్తి గ్రామంలో శనివారం అగ్ని ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో నెలల తరబడి కష్టించిన గడ్డివామి దగ్ధమైందన్నారు. సుమారు రూ.1 లక్షకు పైగా విలువైన 1000 గడ్డిమోపులు, కాలి బూడిదయ్యాయని బాధితుడు వాపోయారు. అక్కుర్తి గ్రామానికి చెందిన రైతు గంపల రవి 15 పాడి పశువులను పెంచుకుంటున్నారు. పశువులకు మేత కోసం ఏప్రిల్‌లో వివిధ గ్రామాల నుంచి వెయ్యికి పైగా వరి గడ్డిమోపులు, సేకరించి వామి వేసుకున్నారు. అప్పు చేసి కొన్న గడ్డి శనివారం ఒక్కసారిగా అగ్నికి ఆహుతైంది. ఈ ఘటనపై అధికారులు విచారణ జరిపి, ఆర్థికంగా నష్టపోయిన రైతును ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## గుర్రప్పనాయుడు కండ్రిగలో పెన్షన్ల పండగ



తొట్టంబేడు, ఆగస్టు 1 ప్రభాతవార్త: తొట్టంబేడు మండలం గుర్రప్ప నాయుడు కండ్రిక గ్రామంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పెన్షన్ల పంపిణీ పండగ వాతావరణం చోటు చేసుకుంది. ఈ కార్యక్రమం 9 బూతుల ఇంచార్జ్ లెక్కల మురళి నాయుడు పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లెక్కల మురళి నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారులకు ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్ సొమ్మును అందజేశారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ, కూటమి నాయకులు, సచివాలయ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## జీతాలు ఇవ్వకుండా వేధిస్తున్నారు!



శ్రీకాళహస్తి,ఆగస్టు 1 ప్రభాతవార్త: గ్రామాల్లో చెత్తాచెదారాలను పరిశుభ్రం చేసే గ్రీన్ అంబాసిడర్స్‌కు చాకిరి చేయించుకొని జీతాలు చెల్లించక వేధిస్తున్నారని వాపోతున్నారు. ప్రకటనల్లో మాత్రం పెద్ద పీట అంటూ నాయకులు చెబుతున్నారు తప్ప ఆచరణలో వారికి నెల నెలా జీతాలు ఇవ్వక వేధిస్తున్నారని వాపోతున్నారు.ప్రతి గ్రామంలో గ్రీన్ అంబాసిడర్లను ఏర్పాటు చేసారు. గ్రామాలను చక్కగా పరిశుభ్రంగా ఉంచుతున్నారు. గ్రామాల్లో కూడా చెత్తా చెదారం లేకుండా ఎంతో పరిశుభ్రంగా ఉంచుతున్న కార్మికులకు జీతాలు ఇవ్వకపోతే ఎలా అని ప్రశ్నిస్తున్నారు. జగన్ ప్రభుత్వంలో నియమించారు.కానీ జీతాలచెల్లింపు సచివాలయ కార్యదర్శులపై ఆదారపడి ఉంది. శ్రీకాళహస్తికి సమీపంలో బ్రాహ్మణ పల్లి పంచాయతీలో గ్రీన్ అంబాసిడర్‌కు 32 నెలల జీతం రావాల్సి ఉందని వాపోతున్నారు. మారుమూల గ్రామాల్లో పారిశుధ్యం పనులు చేసే కార్మికులు జీతాల్లేక తల్లడిల్లుతున్నారని వాపోతున్నారు.

## కంపు కొడుతున్న విష్ణునివాసం రోడ్డు

### బురదలోనే భక్తుల అగచాట్లు



తిరుపతి,ఆగస్ట్ 1ప్రభాతవార్త:తిరుపతి రైల్వేస్టేషన్ కూతవేటు దూరంలోని విష్ణునివాసం ప్రాంతంలో మురికినీరు రోడ్లపైనే నిలిచి కంపు కొడుతోంది. ఇక్కడకు వస్తున్న భక్తులు అడుగుతీసి అడుగే యాలంటే అగచాట్లు పడుతున్నారు. అసలే డ్రైనేజీ అస్తవ్యవస్థంగా తయారైంది. దీనికితోడు వర్షం కురవడంతో రోడ్లపై బురదనీరు నిలచిపోయింది. భక్తులు సుదూరం ప్రాంతంల నుండి వచ్చి ఇక్కడ అధ్వాన్న పారిశుధ్యం చూసి నవ్వుకుంటున్నారు. నగరపాలకసంస్థ పారిశుధ్యం విభాగం ఈ రోడ్లపై పారిశుధ్యం మెరుగుపరచాలని యాత్రికులు కోరుతున్నారు.

## ఒకటవ తేదీ నుండి సెక్షన్ 30 పోలీస్ ఆక్ట్ అమలు



రేణిగుంట, ఆగస్టు 1 ప్రభాతవార్త: రేణిగుంట సబ్ డివిజన్ పరిధిలో ఆగస్టు 1 వ తేదీ నుండి ఆగస్టు 31వ తేదీ వరకు 30 పోలీస్ ఆక్ట్ అమలులో ఉంటుందని రేణిగుంట డీఎస్పీ కార్యాలయం నుండి శనివారం పత్రిక ప్రకటన విడుదల అయింది. రేణిగుంట సబ్ డివిజన్ పరిధిలోని రేణిగుంట, గాజుల మండ్యం, ఏర్పేడు, రైల్వే కోడూరు, ఓబులవారిపల్లె, చిట్వేలు, పుల్లంపేట, పెనగలూరు పోలీస్ స్టేషన్ పరిధిలో యాక్ట్ అమల్లో ఉంటుందని డిఎస్పి శ్రీనివాసరావు ప్రకటనలో పేర్కొన్నారు. ఎలాంటి అవమాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తల్లో భాగంగా జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు ఆదేశాల మేరకు యాక్టు అమలు చేశామన్నారు. ముందస్తుగా పోలీస్ శాఖ నుండి అనుమతులు తీసుకోకుండా సభలు, సమావేశాలు, ర్యాలీలు, ధర్నాలు, రాస్తారోకాలు అదేవిధంగా గుంపులు గుంపులుగా నిర్వహించే కార్యక్రమాలు నిర్వహించకూడదని సూచించారు. నిషేధాజ్ఞలను ఉల్లంఘించిన వారిపై చర్యలు కఠినంగా ఉంటాయని డిఎస్పి హెచ్చరించారు.

## ఆగస్టు 2న ఐఎంఏ డాక్టర్స్ రీజనల్ స్థాయి సదస్సు

### - ఐఎంఏ తిరుపతి బ్రాంచ్ అధ్యక్షులు డా ఏ ఆర్ రెడ్డి

తిరుపతి హెల్త్, ఆగస్టు 1 ప్రభాతవార్త: ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాయలసీమ లోని ఐదు జిల్లాల డాక్టర్ల సమావేశం ఆగస్టు 2వ తేదీ తిరుపతిలోని శిల్పారామంలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఐఎంఏ తిరుపతి బ్రాంచ్ అధ్యక్షులు డాక్టర్ ఏ ఆర్ రెడ్డి తెలిపారు. శనివారం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.ఐఎంఏ 22 వేల సభ్యులతో కూడుకున్న అతిపెద్ద సమస్థ అని,సైన్స్‌లో వచ్చే మార్పులను తెలుసుకుంటే రోగులకు మెరుగైన వైద్యం అందించవచ్చు అనే ఆలోచనతో డాక్టర్స్ అందరూ ఈ సదస్సు హాజరవుతున్నారని తెలిపారు.ఐఎంఏ జాతీయ మాజీ ఉపాధ్యక్షులు డాక్టర్ దగ్గుమాటి శ్రీహరి రావు మాట్లాడుతూ రాయలసీమ ఐదు జిల్లాలలోని అన్ని రకాల డాక్టర్స్, సర్జన్ డాక్టర్లు పాల్గొని అందరు చర్చించుకుని రోగులకు మెరుగైన వైద్యం అందించడమే ఐఎంఏ ముఖ్య ఉద్దేశమని తెలిపారు.గౌరవ అతిథులుగా తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర, శాసనమండలి సభ్యులు డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం, ప్రత్యేక ఆహ్వాని తులుగా డాక్టర్ దగ్గుమాటి శ్రీహరి రావు, డాక్టర్ రాయపు రమేష్ బాబు, డీఎంహెచ్ఓ డాక్టర్ బాలకృష్ణ నాయక్, డాక్టర్ బి.ఎస్ బోస్, డాక్టర్ టి.కార్తీక్, పాల్గొంటారని చెప్పారు. అనంతరం సాయంత్రం కల్చరల్, ఆత్మీయ సమ్మేళనంతో మంచి ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు.

# శాస్త్రోక్తంగా చెంగల్వరాయస్వామి ధ్వజారోహణం



శ్రీకాళహస్తి, ఆగస్టు 1 ప్రభాతవార్త :శ్రీకాళహస్తీశ్వరాలయం లోని చెంగల్వరాయ స్వామి వార్షిక ఆడికృత్తిక మహోత్సవాల సందర్భంగా శనివారం ధ్వజారోహణం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయ వేదపండితులు, ప్రధానార్చకులు, అర్చకుల ఆధ్వర్యంలో ధ్వజారోహణ పూజా కార్యక్రమాలు కన్నుల పండువగాసాగాయి. శ్రీవల్లి దేవసేన సమేత శ్రీచెంగల్వరాయస్వామి ఉత్సవమూర్తికి దివ్యాలంకరణ చేసి కొలువుదీర్చి ఆలయ ప్రధానార్చకులు డాక్టర్ స్వామినాధన్ సారధ్యంలో పూజా కార్యక్రమాలను ఆలయ సంప్రదాయం మేరకు హోమాలు, కలశస్థాపన పూజలను నిర్వహించారు. అనంతరం వేదమంత్రోచ్చా రణలతో చెంగల్వరాయస్వామి ఎదురుగా ధ్వజపతాకాన్ని ధ్వజారోహణ పూజలను వేదమంత్రోచ్చా రణలతో శా స్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం హోమపూజలను జరిపి హోమగుండంలో పూజద్రవ్యా లను సమర్పించి పూర్ణాహుతి గావించారు. అనంతరం కలశ ఉద్వాసన చేసి చెంగల్వరాయస్వామి మూలవిరాట్టుకు విశేషపూజలను జరిపి పూర్ణహారతి ఇచ్చారు. ఈ పూజా కార్యక్రమాల్లో ధర్మకర్తల మండలి చైర్మెన్ కొట్టెసాయి ప్రసాద్, ఇఒ బికె వెంకటేశు, డెప్యూటీ ఇఒ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, ఎఇఒలు విద్యాసాగర్‌రెడ్డి, లోకేష్‌బాబు, టెంపులు ఇన్స్పెక్టర్ వెంకటస్వామి,ధర్మకర్తల మండలి సభ్యులు, వేద పండితులు అర్ధగిరి, గోవిందు ఆర్చకులు పూజలు నిర్వహించారు.ఈ నెల 6 భరణి, 7 ఆడికృత్తిక, 8 తెప్పోత్సవం, 9 కళ్యాణోత్సవం నిర్వహించబడుతుందని ఇఒ బికె వెంకటేశులు వివరించారు.

## పిల్లమేడులో ఎమ్మెల్యేచే పెన్షన్ల పంపిణీ



తొట్టంబేడు, ఆగస్టు 1 ప్రభాతవార్త: తొట్టంబేడు మండలం పిల్లమేడు గ్రామంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పింఛన్ల పంపిణీ కార్యక్రమం ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ముఖ్యఅతిధిగా హాజరై అందించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఏ ఇంటింటికి వెళ్లి పింఛన్లు అందజేశారు. వృద్ధులు, వితంతువులు, వికలాంగులతో మాట్లాడి వారి కష్టసుఖాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ నెల మొదటి రోజే ఇంటి వద్దకే పింఛన్ అందించడమే కూటమి ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం అని పేర్కొన్నారు. ఎన్నికల ముందు ప్రచారంలో పాల్గొన్న తెలుగుదేశం ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. పింఛన్ పంపిణీ అనంతరం గ్రామంలోని తాగునీరు, రోడ్లు వంటి ప్రజా సమస్యల గురించి స్థానికులను అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు మండల అధ్యక్షులు రావిళ్ళ మునిరాజా నాయుడు ఎంపీడీవో పి.సురేంద్రనాథ్, భార్గవ సత్యం తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థినుల గోప్యత కోసం గ్రీన్ మ్యాట్ అందజేత



శ్రీకాళహస్తి, ఆగస్టు 1 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి లోని గురుకుల బాలికల సంక్షేమ కళాశాలలో విద్యార్థినులు బాత్రూమ్స్‌కు వెళ్లే సమయంలో రహదారిపై ప్రయాణించే వారికి కనిపించడం వల్ల తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని కళాశాల యాజమాన్యం జనసేన నాయకులకు విన్నవించింది. ఈ విషయంపై వెంటనే స్పందించిన జనసేన నాయకులు శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ కొట్టే సాయి ప్రసాద్ శనివారం కళాశాలను పరిశీలించారు. విద్యార్థినుల గోప్యతను కాపాడేందుకు అవసరమైన గ్రీన్ మ్యాట్ (గ్రీన్ షేడ్ నెట్)ను ఏర్పాటు చేయించి కళాశాల ప్రిన్సిపాల్ మాధవిలత, యాజమాన్యానికి అందజేశారు. కొట్టే సాయి ప్రసాద్, విద్యార్థినులు క్రీడల్లో మరింత ప్రతిభ కనబరిచేలా వారికి అవసరమైన స్పోర్ట్స్ యూనిఫాంలను కూడా త్వరలో అందజేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కొట్టే సాయి ప్రసాద్, కుమార్, ఢిల్లీ బాబు, చిరంజీవి, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## ఆడికృత్తిక పనులు పరిశీలన




శ్రీకాళహస్తి,ఆగస్టు 1 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి మున్సిపాలిటిలోని బహాదూరు పేటలో నిరుపేదలకు ప్రభుత్వం మంజూరు చేసిన ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్లను శనివారం పొద్దుపొడవక ముందే సీనియర్ తెలుగుదేశం నాయకుడు బాలు డిల్లిబాబు సచివాలయాధికారులతో కలసి అందించారు. ఈ సందర్భంగా ఆయన లబ్దిదారులకు కూటమి ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వివరించారు. ఆలయానికి అనుబంధ ఆలయాల్లో నిర్వహించే భక్త జనంతో సంబంధం ఉన్న ఆడికృత్తిక సందర్భంగా శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి ఆదేశాలతో జరుగుతున్న పనులను డిల్లిబాబు పరిశీలించారు.

## పరశురామేశ్వరుని సేవలో ప్రముఖులు



ఏర్పేడు,ఆగస్టు 1 ప్రభాతవార్త: ఏర్పేడు మండలం గుడిమల్లంలో వెలసిన ఆనందవల్లి సమేత పరశురా మేశ్వరుని సేవలో శనివారం ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రతినిధి బృందం దర్శించుకున్నారు. వారికి ఆలయ మర్యాదలతో చైర్మెన్ బత్తల గిరినాయుడు, ఇఓ మునిశేఖర్ వారి సిబ్బంది వేదపండితులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయాభివృద్ధి,అలాగే అమలు చేయనున్న మాస్టర్ ప్లాన్‌కు సంబంధించి చైర్మెన్ వివరించారు. మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ అనిల్‌కుమార్ నాయక్, ఉపాధ్యక్షుడు శ్రీహరిరావు, రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బాలరాజు, కార్యదర్శి డాక్టర్ బోస్, వారితో పాటు డాక్టర్ జనార్ధన్, డాక్టర్ యుగంధర్‌లు ఉన్నారు.స్వామి అమ్మవార్ల దర్శనానంతరం వారికి వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు అందించారు.

## మానవ అక్రమ రవాణాపై అవగాహన అవసరం



తొట్టంబేడు,ఆగస్టు 1 ప్రభాతవార్త: మానవ అక్రమ రవాణాకు సంబంధించి ఆడపిల్లల్లో అవగాహన ఎంతో అవసరమని న్యాయవాది గుమ్మళ్ళ రాజేశ్వరరావు పిలుపు నిచ్చారు.శనివారం తొట్టంబేడు మండల పరిహద్దుల్లో గల ఎస్‌సి బాలికల హాస్టల్‌లో జిల్లా జడ్జి ఆదేశాల మేరకు అవగాహన సదస్సును నిర్వహించారు.ఈ సందర్భంగా మరో న్యాయవాది రమేష్‌బాబు మాట్లాడుతూ అపరిచయ వ్యక్తులు ఏదైనా ఇస్తే తీసుకోకూడదన్నారు. మాయమాటలు చెప్పి నమ్మించి వంచిస్తారని మోసగాళ్ళకు సంబంధించి బాలికలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎవరికైనా ఏదైనా సమస్య వస్తే టోల్ ఫ్రీ నెంబర్ 15100కు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో విద్యార్థులు,వార్డెన్ పాల్గొన్నారు.

## రాజులపాలెంలో పెన్షన్ పంపిణీ



ఏర్పేడు, ఆగస్టు 1 ప్రభాతవార్త: ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం పంపిణీ కార్యక్రమం ఏర్పేడు మండలంలోని ఏర్పేడు, రాజులపాలెం గ్రామాల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు పేరం నాగరాజ నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్లు అందజేశారు. ప్రతినెల 1వ తేదీనే ఇంటి వద్దకే పెన్షన్ అందిస్తున్న కూటమి ప్రభుత్వ నిర్ణయాన్ని నాయకులు కొనియాడారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉందని తెలిపారు. ఆయన వెంట సీనియర్ నాయకులు పేరం ధనంజయులు నాయుడు, శివశంకర్‌రెడ్డి, గ్రంథాలయ చైర్మన్‌రెడ్డివారి గురవారెడ్డి, నైనూరు పున్నారావు, మోహన్ నాయుడు, సూరి నాయుడు, జగదీష్, గాలి క్రిష్ణవేణి, రాఘవేంద్ర, చంద్రశేఖర్ నాయుడు, రాచేటి సుబ్రమణ్యం, కె.కె.రమణ, గుణా యాదవ్, సుధాకర్ రెడ్డి, రవి నాయుడు, రాజా, నైనూరు బాలాజీ, నరేంద్ర, వై మనోహర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## పసుపు రంగు ప్రాముఖ్యతపై...విద్యార్థులకు అవగాహన




శ్రీకాళహస్తి ఆగస్టు 1 ప్రభాతవార్త: పట్టణంలోని ది స్కూల్ లో శనివారం కిండర్ గార్టెన్ విద్యార్థులచే యెల్లో కలర్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. చిన్నారులు పసుపు రంగు దుస్తుల్లో కనిపించి స్కూల్ మొత్తాన్ని పసుపు మయం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా కిండర్ గార్టెన్ విద్యార్థులు పసుపు రంగు దుస్తులుధరించి వచ్చారు. అరటిపండు, మామిడిపండు, నిమ్మ, మొక్కజొన్న, సూర్యుడు వంటి పసుపు రంగు పండ్లు, కూరగాయలు, వస్తువుల బొమ్మలు తయారు చేసి ధరించారు. చిన్నారుల హడావుడి, ఉత్సాహం చూసి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ముగ్ధులయ్యారు. విద్యార్థులు పసుపు రంగుపై చిన్న చిన్న ఉపన్యాసాలు ఇచ్చారు.పసుపు రంగు పాటలు, నృత్య ప్రదర్శనలు చేసి అందరినీ అలరించారు. ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండెంట్ జనార్దన్ రావు జె. పవార్ మాట్లాడుతూ పసుపు రంగు ఆనందానికి, సానుకూలతకు సంకేతమని అన్నారు. పసుపు రంగులో ఉండే పండ్లు, కూరగాయలు మరియు ఆహార పదార్థాల్లో విటమిన్ సి.అధికంగా ఉంటుందని, అది మన రోగనిరోధక శక్తిని పెంచుతుందని తెలిపారు. చిన్న వయసులోనే పిల్లలకు రంగుల గురించి, వాటి ప్రాముఖ్యత గురించి, ఆరోగ్యకరమైన ఆహారం గురించి అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన వారిలో ప్రధాన ఉపాధ్యాయురాలు పి.విశాల, కిండర్ గార్టెన్ ఉపాధ్యాయ బృందం ఉన్నారు.

## భరోసా పెన్షన్ పేదలకు వరం



శ్రీకాళహస్తి, ఆగస్టు 1 ప్రభాతవార్త ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం పేదలకు ఎంతో ఉపయోగకరంగా ఉందని రాష్ట్ర టీడీపీ కార్యదర్శి మాసారపు సుబ్బయ్య అన్నారు. శనివారం బహదూర్‌పేట రాతిపని వారి వీధిలో జరిగిన పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. లబ్ధిదారులకు పెన్షన్లు అందజేశారు. కూటమి ప్రభుత్వం ప్రతినెల 1వ తేదీనే ఇంటివద్దకే పెన్షన్ అందిస్తోందన్నారు. ఇది వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు ఎంతో మేలు చేస్తోందని తెలిపారు.

## భోగాపురం విమానాశ్రయంలో... శ్రీకాళహస్తి కలంకారి కళాఖండాలు

శ్రీకాళహస్తి,ఆగస్టు 1 ప్రభాతవార్త: భోగాపురం విమానాశ్రయంలో శ్రీకాళహస్తికి చెందిన కలంకారి కళ భోగం ఏర్పాటు చేసారు. శనివారం ప్రధాని నరేంద్రమోదీచే ప్రారంభించిన విమానాశ్రమంలో శ్రీకాళహస్తి కలంకారి అలంకారాలకు అవకాశం కల్పించటం మంత్రి రామమోహన్ నాయుడులోని కళకు గుర్తింపు అని శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి అభివర్ణించారు. ఇక్కడ ప్రత్యేకాకర్షణగా శ్రీకాళహస్తికి చెందిన కలంకారి కళాకారుడు రమేష్ రూపొందించిన అధ్బుతమైన కలంకారి కళాఖండం ఏర్పాటు చేసారన్నారు. 2019లోనే భోగాపురం విమానాశ్రయానికి తెలుగుదేశం పునాదులు వేసిందని అవసరమైన అనుమతులు తెచ్చారని అధికారంలోకి రాగానే మంత్రి కించెరపు రామమోహన్‌నాయుడు పట్టుబట్టి సాధించి ఉత్తరాంధ్ర వ్యాపారానికి జీవం పోసారన్నారు.

## ఠంచన్‌గా... పెన్షన్



శ్రీకాళహస్తి, ఆగస్టు 1 ప్రభాతవార్త : ఐదేళ్లు కక్ష సాధింపులతో పరిపాలించిన వైకాపా పాలనలో ఇచ్చిన మొక్కుబడి పెన్షన్లు, ఉద్యోగులకు జీతాలు ఎప్పుడు వస్తాయో తెలియదు. కానీ నేడు కూటమి ప్రభుత్వ అధికారం చేపట్టిన తరువాత ఉద్యోగులకు,పెన్షన్ దారులకు ఠంచనుగా 1వ తేది అందిస్తున్నామని తెలుగుదేశం నాయకులు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా దేశం నాయకులు మాట్లాడుతూ గత వైసిపి పాలనలో సంక్షేమం పరంగా, అభివృద్ధి లోనూ నిర్లక్ష్యానికి గురైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజానీకానికి సంక్షేమం, అభివృద్ధి ఫలాలను అందించడానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ, చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ఎన్డీయే కూటమి ప్రభుత్వం పొద్దు పొడవక ముందే పేదల సేవకు ప్రతీ ఇంటి గడపకు వెళుతోందని తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి యం.ఉమేష్ రావు కొనియాడారు. శ్రీకాళహస్తి పట్టణం, 18వ వార్డు, కొత్త కోనేరు యస్టీ కాలనీకి చెందిన లబ్ధిదారులకు పింఛను పంపిణీ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ, బిజెపి మరియు జనసేన నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వన్నెకుల క్షత్రియ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు లక్కమనేని మధుబాబు, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, శ్రీకాళహస్తి పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్, మాజీ కౌన్సిలర్ షేక్ మహబూబ్ బాషా, శ్రీకాళహస్తి పట్టణ సహకార బ్యాంకు మాజీ ఛైర్మన్ డి.వి.నారాయణ, గిరిజన విభాగం నాయకుడు తుపాకుల ప్రసాద్, గంగయ్య, తెలుగు మహిళా నాయకురాలు కె.విజయ, మణెమ్మ, సచివాలయ అధికారి ఫర్హానా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ స్కౌట్ స్కార్ఫ్ దినోత్సవం



శ్రీకాళహస్తి రూరల్, ఆగస్టు 1 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి పట్టణంలోని భాస్కర్‌పేట, బాబుగ్రహారం మునిసిపల్ ఉన్నత పాఠశాలలు, తొండమనాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రపంచ స్కౌట్ స్కార్ఫ్ దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ సభ్యులు స్కార్ఫ్‌లు ధరించి ఉత్సాహంగా పాల్గొని స్కౌటింగ్ సేవా స్ఫూర్తిని చాటిచెప్పారు.భాస్కర్‌పేట మునిసిపల్ ఉన్నత పాఠశాలలో జిల్లా కార్యాలయ కమిషనర్ టి. రమేష్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో తొండమనాడు పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు పి. కృష్ణయ్య, భాస్కర్‌పేట పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు జ్ఞానప్ప, బాబుగ్రహారం పాఠశాలలో ప్రధానోపాధ్యాయిని శ్రీదేవి, స్కౌట్ మాస్టర్ జయసింహ, గైడ్ కెప్టెన్లు పి.పద్మావతి, పావని, యోగానందం, వెంకటాద్రి, మురళి, గైడ్ కెప్టెన్ నాగజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## శిశు వికాస్ యోజనను సద్వినియోగం చేసుకోండి



ఏర్పేడు, ఆగస్టు 1 ప్రభాతవార్త: ఒకటి నుంచి పదవ తరగతి లోపు విద్యార్థులకు సి ఎస్ ఆర్ ఫండ్స్ ద్వారా శిశు వికాస్ యోజన పథకం అందించే సౌకర్యాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని బాపూజీ విద్యాసంస్థల అధినేత వేమూరి బాలాజీ నాయుడు కోరారు. పివిఆర్ గ్రూప్ ఆర్గనైజేషన్‌చే ఆ పాఠశాలకు చెందిన గుండ్రాజు దీక్షితకు శిశు వికాస్ యోజన సభ్యత్వ పత్రాన్ని శనివారం ఆయన అందజేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆ సంస్థ ప్రతినిధులు రాష్ట్ర సూపర్వైజర్ వెంకటరమణ, కోఆర్డినేటర్ లక్ష్మయ్య, జిల్లా ఇంచార్జ్ సుకుమార్ రాజులు మాట్లాడుతూ శిశు వికాస్ యోజన ప్రయోజనాలను వివరించారు. సభ్యత్వం పొందిన ప్రతి విద్యార్థి ఏడాదిలో చికిత్స కోసం 25 వేల గ్రాంటు, ఉన్నత విద్య కోసం ఐదు లక్షల స్కాలర్షిప్, మూడులక్షల ప్రాణ నష్టపరిహారం లతోపాటు ఐదు నుంచి 10వ తరగతి వరకు ప్రతి ఏటా 3000 నుంచి 7000 వరకు స్కాలర్షిప్లు, 21 సంవత్సరాల తరువాత ఐదు సంవత్సరాల పాటు ఏటా రెండు లక్షల వరకు వడ్డీ లేని రుణం అందజేస్తారని వివరించారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు హెడ్మాస్టర్ మధు, విద్యార్థిని దీక్షిత తల్లిదండ్రులు పరమానంద్, గిరిజ, ఆపరేటర్ వి ధరణి పతి, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.